kamineni™

KAMINENI HOSPITALS

# ఈనాడు



'వరల్డ్ నో టుబాకో డే' పురస్కరించుకొని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం 2కె రన్‌ను మాజీ క్రికెటర్ వి.వి.ఎస్.లక్ష్మణ్ ప్రారంభించారు. కామినేని వైద్యులు రవీందర్‌రెడ్డి, ఆసుపత్రి డైరెక్టర్ వసుంధర, సీఈఓ డా.సత్యనారాయణ, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

-న్యూస్‌టుడే, ఎల్బీనగర్

# ఆంధ్రజ్యోతి

పొగాకు ఉత్పత్తులతో కలిగే అనర్థాలపై

## ప్రజల్లో మరింత అవగాహన పెరగాలి : వీవీఎస్ లక్ష్మణ్



2కె రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్

మన్సూరాబాద్ : ఎల్బీనగర్‌లో ప్రముఖ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ సందడి చేశారు. పొగాకు ఉత్పత్తులను వాడొద్దంటూ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన రన్‌లో ఆయన పాల్గొన్నారు. వరల్డ్ నో టుబాకో డేను పురస్కరించుకుని కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో 2కె రన్‌ను శనివారం ఉదయం ఎల్బీనగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మణ్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొగాకు ఉత్పత్తులను వాడటం వల్ల మనిషి క్యాన్సర్ బారిన పడతారన్నారు. గుండె, ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయని వివరించారు. మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలం, ఆరోగ్యాన్ని కాపాడుకోవటంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పొగ తాగే వారే కాకుండా వారి కుటుంబసభ్యులు, స్నేహితులు కూడా రోగాల బారిన పడతారన్నారు. పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. 2కె రన్ నిర్వహించిన కామినేని ఆస్పత్రి యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. రన్ ఇండోర్ స్టేడియం నుంచి కొత్తపేట అష్టలక్ష్మి ఆలయం నుంచి తిరిగి స్టేడియం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ వసుంధర కామినేని, సీఈవో డాక్టర్ సత్యనారాయణ, , శశిధర్ రెడ్డి, డాక్టర్ రవీందర్‌రెడ్డి, అశ్విన్‌షా, సుజాత, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# నమస్తే తెలంగాణ

మన పత్రిక మన ఆత్మగౌరవం

## స్నేహితులు పొగ తాగకుండా చూసేవాడిని



2 కె రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న వీవీఎస్.లక్ష్మణ్

సిటీబ్యూరో/మన్సూరాబాద్, టీ మీడియా

ప్రతి ఒక్కరూ ధూమపానానికి దూరంగా ఉండాలని భారత మాజీ క్రికెటర్ వీవీఎస్.లక్ష్మణ్ సూచించారు. పొగాకు వ్యతిరేకత దినోత్సవం సందర్భంగా పొగాకు వాడకం దాని దుష్ఫలితాలపై అవగాహన కల్పించేందుకు కామినేని హాస్పిటల్స్, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద నిర్వహించినప 2కె రన్ విజయవంతంగా కొనసాగింది. వీవీఎస్ లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తాను సిగరెట్, పొగాకు వాడటానికి ఇష్టపడనని, తన స్నేహితులను పొగ తాగకుండా చూసేవాడినన్నారు. పొగ తాగే వారితో పాటు వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు ప్యాసివ్ ద్వారా వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. అనంతరం కామినేని హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి అవగాహన కార్యక్రమాలకు సిగరెట్ తయారు దారుల నుంచి మొదట్లో వ్యతిరేకత ఉన్న ప్రజల చైతన్యం ముందు తలొగ్గాల్సి వచ్చిందన్నారు. ఈ మహమ్మారి గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్ డైరెక్టర్ వసుంధర కామినేని, సీఈఓ డాక్టర్ సత్యనారాయణ, టి. మహేందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, డాక్టర్ అశ్విన్‌షా, డాక్టర్ కోదండపాణి, డాక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

### ■ భారత మాజీ క్రికెటర్ లక్ష్మణ్

kamineni™

KAMINENI HOSPITALS

సత్యమేవ జయతే
సాక్షి


2కె రన్ ప్రారంభిస్తున్న లక్ష్మణ్

సాక్షి, సిటీబ్యూరో: ఎల్‌బీనగర్ కామినేని హాస్పిటల్స్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద నిర్వహించిన 2కె రన్‌ను మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ ప్రారంభించారు. కామినేని హాస్పిటల్స్ డైరెక్టర్ వసుంధర కామినేని, సీఈఓ సత్యనారాయణ పాల్గొన్నారు. టొబాకో కంట్రోల్ సెల్ హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పొగాకు మానాలని పిలుపునిచ్చారు.

సోమవారం 1-6-2014 సిటీ
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# పొగాకు వాడకాన్ని నిరోధించాలి: వీవీఎస్ లక్ష్మణ్

మన్సూరాబాద్ : పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నిరోధించి అందరి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ప్రముఖ క్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్ అన్నారు. పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని పొగాకు ఉత్పత్తుల వాడకంతో వచ్చే వ్యాధుల పై అవగాహన కల్పించడానికి ఎల్‌బీనగర్ కామినేని ఆసుపత్రి శనివారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం నుంచి ఎల్‌బీనగర్ రింగ్ రోడ్డు వరకు టూ-కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిఎస్ లక్ష్మణ్ ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఊపి రన్ ను ప్రారంభించారు. పల్మనాలజిస్ట్ డాక్టర్ రవీందర్ రెడ్డి, కామినేని ఆసుపత్రుల డైరెక్టర్ డాక్టర్ కామినేని వసుంధర, సిఇఓ డా.సత్యనారాయణ, క్యాన్సర్ వ్యాధి చికిత్స నిపుణులు డాక్టర్ అశ్విన్ షా,డా.కోదండ పాణి తదితరులు పాల్గొన్నారు.



టూ- కే రన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్

THE HANS INDIA
MAKING A DIFFERENCE
An English Newspaper
06 SUNDAY 1 JUNE 2014 HYDERABAD HANS
METRO FARE

# Smokers are responsible for ill-health in their family: Laxman

OUR BUREAU

On the eve of World No Tobacco Day, Kamineni Hospitals conducted a 2K run at the Saroornagar Indoor Stadium in order to create awareness about the ill-effects of active and passive tobacco smoking.

Ex-cricketer VVS Laxman flagged off the run and participated in it along with officials of the hospital along with other volunteers. He voiced his support for the need for a radical social change leading to tobacco control. Over 200 people participated in the run.

Laxman said that he protested and prevented the use of tobacco among his family and friends.

"Smokers should hold themselves responsible for all the ill-effects of passive smoking suffered by their families," he said.

Dr Ravinder Reddy, programme organiser, Kamineni Hospitals, said, "Even though programmes like these were strongly opposed by tobacco manufacturers in the past, the inherent awareness in the society overcame that opposition successfully, which thereafter led to the printing of warning signs on various tobacco and tobacco related products."

He also said that it was important to give a detailed and clear explanation about the fatal effects of tobacco use.



Ex-cricketer VVS Laxman flagging of f the 2k run held by Kamineni Hospitals on Saturday

METRO INDIA BETA
THE SPIRIT OF HYDERABAD



"I am against the use of tobacco and tobacco related products, and prevented my family and friends from taking tobacco in any form
VVS LAXMAN, FORMER CRICKETER




# Tobacco cessation clinic launched

The clinic adopts an evidence based approach with specialist pulmonologists, counsellors and other health professionals working on each tobacco user to help him/her quit tobacco usage, said the press release.

Tobacco use is a leading cause of cancer of the oral cavity and lung and is a major cause of heart disease and TB mortality, it said. It even causes impotence, poor skin condition and bladder cancer.

Meanwhile, 2K run was conducted in the city on Saturday. "Smokers should hold themselves responsible for all the ill-effects of passive smoking suffered by their families, said former cricketer VVS Laxman." "I am against the use of tobacco and tobacco related products, and prevented my family and friends from taking tobacco in any form," said Laxman. He participated in the 2K run at Saroornagar Indoor stadium organised by Kamineni Hospitals.

Programme organiser of Kamineni Hospitals Ravinder Reddy said, "Even though programmes like this were strongly opposed by tobacco manufacturers in the past, the inherent awareness in the society overcame all that opposition successfully, which thereafter led to the printing of warning signs on various tobacco and tobacco related products."